Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..





epaper.telanganaveena.com | సంపుటి :2 | సంచిక: 71 | హైదరాబాద్ | 03 మంగళవారం డిసెంబర్ 2024 | పేజీలు: 8 | రూ.3/-

## తెలంగాణ అంటే మొదటిగా గుర్తొచ్చే పేరు కేసీఆరే

**హైదరాబాద్,నవంబర్ 2 (తెలంగాణ వీణ):**

తెలంగాణ అంటే అందరికీ గుర్తొచ్చే పేరు కేసీఆర్.. టీఆర్ఎస్ అంటే గుర్తొచ్చే పేరు కేసీఆర్.. కానీ తెలంగాణ భవన్ అంటే అందరికీ గుర్తొచ్చే పేరు ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి పేరు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ భవన్‌లో ఎవరున్నా లేకపోయినా.. శ్రీనివాస్ రెడ్డి ప్రతి రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 దాకా ఉండి పోయేవారు. జల దృశ్యం కావొచ్చు.. తెలంగాణ భవన్ కావొచ్చు.. ఎక్కడైనా సమయపాలన కచ్చితంగా పాటించేవారు.

2





## పది నెలల్లోనే అద్భుతాలు

# జరుగుతాయా?

- తెలంగాణ సమాజమే మా కుటుంబం ● ప్రభుత్వంపై విషప్రచారాన్ని తిప్పికొట్టండి
- మా తలరాతలు మార్చిన ప్రజాప్రభుత్వం ● మీరే ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి!
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి ● ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం
- అంబులెన్సులు ప్రారంభించిన సీఎం ● సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా ఇందిరమ్మ పాలన
- దిగ్విజయంగా సాగుతున్న గృహజ్యోతి పథకం ● ప్రజాప్రభుత్వం సంకల్పం సత్ఫలితాలిస్తోంది
- హైదరాబాద్ లో 10 లక్షలకు పైగా కుటుంబాలకు లబ్ది ● గృహజ్యోతి పథకంపై సీఎం రేవంత్ ట్వీట్

**హైదరాబాద్,డిసెంబర్8(తెలంగాణ వీణ):**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలే అవుతోందని, ఈ పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా? అయినా ఈ కాలంలో మనం చేయాల్సింది చేశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై జరుగుతోన్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మీరు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే అన్నారు. ఈ ప్రభుత్వం కష్టం మీద వచ్చిందని చెప్పడం లేదని, కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించడం ద్వారా మా తలరాతను మార్చి పెద్ద బాధ్యతలు ఇచ్చారని, కాబట్టి విషప్రచారాన్ని కూడా తిప్పికొట్టే బాధ్యత మీదే అన్నారు. నల్లచట్టాలు తెచ్చిన మోదీ, వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆరోగ్య ఉత్సవాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్‌లో గల హెచ్ఎండీఏ మైదానంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. ప్రజాపాలన వేడుకల్లో భాగంగా 213 అంబులెన్స్‌లను ప్రారంభించారు. 108, 102 వాహనాలను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత విద్య, వైద్యం అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ రెండింటిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఏడాదిలోపు తమ ప్రభుత్వం వైద్యశాఖలో 14 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. వైద్య శాఖ బలోపేతమైతేనే ఆరోగ్య తెలంగాణ నిర్మాణమవుతుందన్నారు. దేశంలో ఇంత పెద్ద ఎత్తున వైద్య శాఖలో ఎవరూ భర్తీ చేయలేదన్నారు. దేశంలోనే అత్యధిక డాక్టర్లను అందించే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ సమాజమే తమ కుటుంబం అనుకొని తాము ఉద్యోగాలు ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ ఎనిమిది మెడికల్ కాలేజీలను ఇచ్చి కనీస వసతులు కల్పించలేదని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఉద్యోగాలు ఊడితేనే యువతకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. పరీక్షలు వాయిదా వేయమని చాలామంది డిమాండ్ చేశారని, కానీ విద్యార్థుల విలువైన సమయం వృథా అవుతుందని అలా చేయలేదన్నారు. కానీ గత ప్రభుత్వం పలుమార్లు వాయిదా వేసిందన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నదని... తాము మాత్రం పంటలు వేసేలా ప్రోత్సహించామన్నారు. సన్నాలకు రూ.500 బోనస్ ప్రకటించామని గుర్తు చేశారు. తాము అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు పడుతుంటే కొంతమందికి భయం పట్టుకుందన్నారు. సంక్రాంతికి ముందు గంగిరెద్దుల వాళ్లు వచ్చినట్లు కొంతమంది వస్తారని, కానీ వారు వచ్చేది పంచాయతీ ఎన్నికల కోసమే అన్నారు.




## ఫుట్‌బాల్ మ్యాచ్‌లో

# వివాదం..

## అభిమానుల మధ్య ఫైట్..

## 100 మందికిపైగా మృతి!

ఆఫ్రికా దేశం గినియాలో విషాదం చోటుచేసుకున్నది. ఓ ఫుట్‌బాల్ మ్యాచ్ సందర్భంగా అభిమానుల మధ్య జరిగిన గొడవ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఇరు వర్గాలు పరస్పరం దాడి చేసుకోవడంతో 100 మందికిపైగా మరణించారు. గినియా మిలిటరీ జుంటా నేత మమాడి దౌంబోయ గౌరవార్థం జెరెకోరె నగరంలో ఫుట్‌బాల్? టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్ మధ్యలో రిఫరీ తీసుకున్న ఓ నిర్ణయంతో వివాదం తలెత్తింది. దాన్ని వ్యతిరేకించేందుకు ఓ జట్టు అభిమానులు మైదానంలోకి దూసుకెళ్లారు. దీంతో అవతలి టీమ్ అభిమానులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య పెద్ద ఘర్షణ చెలరేగింది. వీధుల్లోకి వచ్చి పరస్పరం దాడులు చేసుకున్నారు.దీంతో వంద మందికిపైగా మరణించగా, చాలామంది తీవ్రంగా గాయపడ్డారు. దీంతో వీధులంతా రక్తసిక్తంగా మారాయి. ఎక్కడ చూసినా మృతదేహాలు చెల్లాచెదురుగా పడిఉన్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు వెల్లడించారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## కేసీఆర్ ఒక మొక్క కాదు..

# వేగుచుక్క

**హైదరాబాద్, నవంబర్ 2 (తెలంగాణ వీణ):**


తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మొక్క అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కేసీఆర్ మొక్క కాదు పీకేయడానికి కేసీఆర్ ఒక వేగుచుక్క అని కొనియాడారు. రేవంత్ రెడ్డి గురువులకే చుక్కలు చూపించి తెలంగాణ సాధించిన శక్తి కేసీఆర్ అని కవిత ప్రశంసించారు. ఎమ్మెల్సీ కవిత నివాసంలో కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టి వేధిస్తే ఊరుకోబోము. ముఖ్యమంత్రి, మంత్రులు అదే పనిగా తిట్ల పరిపాలన చేస్తున్నారు. కేసీఆర్ పాలనలో నిధులు వరదలయ్యి పారేవి%ొ% ఇప్పుడు రాష్ట్రంలో తిట్లు పారుతున్నాయని కవిత విమర్శించారు.

## మహిళలు ఏమైనా

# కుందేళ్లా?

## పిల్లల్ని కంటే ఉద్యోగాలు దొరికే- పరిస్థితి కూడా లేదు

## మోహన్ భగవత్ వ్యాఖ్యలపై రేణుకా చౌదరి ఆగ్రహం




వివరాలు 2లో

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## తెలంగాణ రాజకీయ చరిత్రపై చెరగని సంతకం

తెలంగాణ తొలి దశ ఉద్యమ సారథి.. రెండు సార్లు ముఖ్యమంత్రి పదవి.. సుదీర్ఘ కాలం పాటు గవర్నర్ బాధ్యతలు.. చిన్న వయసులోనే మంత్రి హోదా... ఆయనే డాక్టర్ మర్రి చెన్నారెడ్డి. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై చెన్నారెడ్డి వేసిన ముద్ర చాలా



ప్రభావవంతమైనది. రాజకీయ దురంధరుడిగా.. పాలనాదక్షుడుగా ఆయన నడిచిన బాట అనితర సాధ్యం. తెలంగాణ రాష్ట్ర సాధనకు కారణభూతుడు కూడా ఆయనే. 1969 ఉద్యమాన్ని పతాక స్థాయికి చేర్చి.. మలిదశ ఉద్యమానికి మార్గం సుగమం చేశారు డాక్టర్ చెన్నారెడ్డి. 1971 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజా సమితి (టీపీఎస్) అఖండ విజయం సాధించినప్పటికీ, సీపీఐ నేత ఎస్ఏ డాంగే సలహాతో ఇందిరాగాంధీ రాష్ట్ర ఏర్పాటుకు నిరాకరించారని చెబుతారు. కొన్ని రక్షణలను హామీగా పొందడంతో సరిపెట్టుకొని, చెన్నారెడ్డి టీపీఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేశారు. చెన్నారెడ్డి, 'తెలంగాణ అభిమాని, నిర్ద్వంద్వంగా తెలంగాణవాది.' చెన్నారెడ్డి మాటలు ఎంతో ప్రేరణాత్మకంగా, ఆసక్తికరంగా, ఉల్లాసంగా ఉండేవని ఆయనను కలిసిన వారు..ఆయన గురించి తెలిసిన వారు చెబుతారు. రాజకీయాలలో ఎదుగుతున్న, ఎదగాలనుకున్న యువ నాయకులకు చెన్నారెడ్డి జీవితం గొప్ప పాఠ్యగ్రంధం. ఆయనకు వున్న రాజకీయ పరిజ్ఞానం, నేతృత్వ లక్షణాలు, సంక్షోభ నిర్వహణలో నైపుణ్యత, క్లిష్టమైన రాజకీయ పరిస్థితుల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించే తీరు ఇతరులలో అరుదుగా కనిపిస్తుంది. 1950లో ప్రొవిజనల్ పార్లమెంట్‌కు నామినేట్ కావడం, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ విప్‌గా నియమితులవడం కాక ముందు, చెన్నారెడ్డి మూడు సంవత్సరాలు వైద్యవృత్తిలో వున్నారు. చిన్ననాటి నుంచి డాక్టర్ కావాలని కలగన్న చెన్నారెడ్డి తన 22వ ఏట ఎంబీబీఎస్ పట్టా తీసుకోవడం ద్వారా ఆయన కల నెరవేర్చుకున్నారు. ఆ తర్వాత వరంగల్ గాంధీ ఆస్పత్రిలో ప్రభుత్వ డాక్టర్ గా నియమితులయ్యారు. ఉద్యోగంలో చేరిన రెండు నెలల్లోనే రాజీనామా చేసి హైదరాబాద్ లో సొంతంగా రెండు హాస్పిటళ్లు ఏర్పాటు చేసి వైద్యం చేయడం మొదలుపెట్టారు. రెండేండ్ల తర్వాత ఆ రెండు హాస్పిటళ్లను మూసివేసి, తన జీవితాన్ని దేశ రాజకీయాలకు అంకితం చేశారు. 30 సంవత్సరాలు పీసీసీ వర్కింగ్ కమిటీ సభ్యునిగా ఉన్నారు. పార్లమెంటులో హైదరాబాద్ లోని విషమ పరిస్థితులను గురించి చెన్నారెడ్డి చేసిన ప్రసంగాలు నెహ్రూ, రాజాజీ వంటి వారిని ఆకర్షించాయి. దీంతో చెన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ విప్ గా ఎన్నికయ్యారు. 1952లో, హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికై, బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. 1967 సాధారణ ఎన్నికల తరువాత, ఇందిరాగాంధీ కేంద్ర కేబినెట్‌లో చేరమని సూచించినప్పటికీ, ముఖ్యమంత్రిగా కొనసాగడానికే మొగ్గుచూపిన బ్రహ్మానందరెడ్డి తనకు బదులుగా చెన్నారెడ్డి పేరును ప్రతిపాదించారు. ముల్కీ ఉద్యమాన్ని నడిపేందుకు 'తెలంగాణ ప్రజా సమితి' (టీపీఎస్)ను స్థాపించిన ఏ.మదన్‌మోహన్, తన అధ్యక్ష స్థానాన్ని చెన్నారెడ్డికి అప్పగించారు. ఇది చెన్నారెడ్డి నేతృత్వ సామర్థ్యాలను, నాయకత్వ పటిమను ప్రజలు తెలుసుకోవడానికి, తరువాత జరిగిన 1971 లోక్‌సభ, 1978 అసెంబ్లీ, 1980 లోక్‌సభ, 1989 లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికలలో 'భారీ విజయాలు' సాధించడానికి మార్గం సుగమం చేసింది. ఈ విజయాల వల్ల చెన్నారెడ్డి 'అద్భుతమైన నాయకత్వ నైపుణ్యం' ఉన్న వ్యక్తిగా నిరూపితమయ్యారు. ఎన్టీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ, జైలు భరో కార్యక్రమం అద్భుతంగా ఆయన నిర్వహించడంతో రాష్ట్ర కాంగ్రెస్‌ను ఉత్తేజపరిచాయి. 1989 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ 294 సీట్లలో 181 సీట్లు గెలుచుకుంది. డాక్టర్ చెన్నారెడ్డి రెండవ సారి ముఖ్యమంత్రి అయ్యారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి వంటి వ్యక్తులు రాజకీయాల్లోకి రావడం తెలంగాణ ప్రజల భాగ్యం. తెలంగాణ ఉద్యమానికి ఆయన దిశానిర్దేశర, నాయకత్వ నైపుణ్యం, ప్రజలతో సన్నిహితంగా మమేకం కావడం వంటి ప్రత్యేకతలు ఆయనను అసాధారణ నేతగా నిలిపాయి. రాజకీయ చతురతతోనూ, ప్రగతిశీల ఆలోచనలతోనూ, అత్యున్నత ప్రజాసేవా దృక్పథంతోనూ ఆయన తన సేవలు అందించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర అపూర్వం, అపురూపం. దీనిపై రెండో మాట లేదు. వర్తమాన తెలంగాణ విజయగాథలో చెన్నారెడ్డి స్ఫూర్తి ప్రతిబింబిస్తున్నది. ఆయన విలువలు, ఆలోచనల నుంచి మనం ఎన్నో, ఎన్నెన్నో పాఠాలు నేర్చుకోవాలి. మర్రి చెన్నారెడ్డి లేకుండా తెలంగాణ ఉండేది కాదు. అందుకే ఆయన చిర స్మరణీయులు. తెలంగాణ రాజకీయ చరిత్రలో చెరగని సంతకం.

(డిసెంబర్ 2- మర్రి చెన్నారెడ్డి వర్ధంతి)

మొదటి పేజీ తరువాయి

## మహిళలు ఏమైనా కుందేళ్లా?

హైదరాబాద్,డిసెంబర్8(తెలంగాణ వీణ):

వరుసగా పిల్లలను కనడానికి మహిళలు ఏమైనా కుందేళ్లా? అని కాంగ్రెస్ సీనియర్ నేత రేణుకా చౌదరి మండిపడ్డారు. ప్రతి జంట ముగ్గురు పిల్లలను కనాలని ఆరెస్సెస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ ఇటీవల పిలుపునిచ్చారు. దేశంలో జనాభా వృద్ధి రేటు తగ్గుదలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ మహిళా నేత రేణుకా చౌదరి తీవ్రంగా స్పందించారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, పిల్లల్ని కంటే ఉద్యోగాలు దొరికే పరిస్థితి కూడా లేదన్నారు. ఉద్యోగం లేని అబ్బాయిలకు అమ్మాయిలను ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రారన్నారు. మోహన్ భగవత్ ఎక్కువమంది పిల్లలను కనాలని చెబుతున్నాడని, కానీ అలా కనేందుకు మహిళలు కుందేళ్లు కాదన్నారు. ఈ మాటలు చెప్పేవాళ్లు ఎంతమంది పిల్లలను పెంచగలరు? అని ప్రశ్నించారు. అలా మాట్లాడేవారి అనుభవాలు ఏమిటో బాగా తెలుసని వ్యాఖ్యానించారు. దేశంలో పెరుగుతున్న ధరలపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరైనా అనారోగ్యంతో ఆసుపత్రి పాలైతే చికిత్సకయ్యే ఖర్చు భారీగా ఉంటోందన్నారు.

మొదటి పేజీ తరువాయి

## తెలంగాణ అంటే మొదటిగా గుర్తొచ్చే పేరు కేసీఆరే

జలదృశ్యం టు తెలంగాణ భవన్..ఇదీ శ్రీనివాస్ రెడ్డి ప్రస్థానం అని హరీశ్‌రావు ప్రశంసించారు. చాలా మందికి రాజకీయాల్లోకి రావాలని ఉంటుంది. ఇలా వచ్చే వారిలో ఒక్కొక్కరికి కొన్ని లక్ష్యాలు ఉంటాయి. ఆ మాదిరిగానే శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రావాలనే ఆకాంక్షతో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. జలదృశ్యంలో పార్టీ పెట్టాక మూడో రోజు శ్రీనివాస్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి కలిసి కేసీఆర్‌ను పరిచయం చేసుకున్నారు. 1999లో వెటర్నరీ ప్రొఫెసర్‌గా రిటైర్ అయ్యాను. 1969లో తెలంగాణ కోసం పోరాడి జైలుకు వెళ్లాను అని శ్రీనివాస్ రెడ్డి కేసీఆర్‌కు చెప్పారు. అప్పుడే బాగా కమిట్‌మెంట్ ఉన్న వ్యక్తి అని రామ్మోహన్ రెడ్డి కేసీఆర్‌తో అన్నారు. ఆ నిమిషం నుంచే ఆఫీసు సెక్రటరీగా మారిపోయారు శ్రీనివాస్ రెడ్డి. పార్టీతో ఇవాళ్టి వరకు 25 ఏండ్ల ప్రస్థానం శీనన్నది. ఆయనంటే అందరికీ గౌరవం. ఆయన ముఖంలో కోపం గానీ, తక్కువ చేసి మాట్లాడడం కానీ, పరుషపదజాలం కానీ ఆయన నోట ఎప్పుడూ వినలేదు. 25 ఏండ్లలో ప్రేమ, చిరునవ్వు, ఓపిక, మంచినతం చూశాను తప్ప కోపం చూడలేదు అని హరీశ్‌రావు తెలిపారు. వెటర్నరీ కాలేజీ విద్యార్థి నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు శ్రీనివాస్ రెడ్డి. చెన్నారెడ్డి నాయకత్వంలో ఉద్యమం చేసి జైలుకు వెళ్లారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలనే బలమైన ఆకాంక్షలో ఉండే కాబట్టి కేసీఆర్ నాయకత్వంలో పని చేశారు. శ్రీనివాస్ రెడ్డి అంటే ట్రిపుల్ డీ.. డిటర్మినేషన్, డెడికేషన్, డీవోషన్. తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలనే డిటర్మినేషన్, బాధ్యతగా, నీతిగా, నిజాయితీగా పని చేయాలనే డెడికేషన్, కేసీఆర్ పట్ల దైవంగా పని చేయాలనే డీవోషన్ శ్రీనివాస్ రెడ్డిలో ఉన్నాయి. కేసీఆర్ ఈజ్ రైట్.. మై బాస్ అనే డివోషన్‌తో ఉండేవారు శ్రీనివాస్ రెడ్డి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కేసీఆర్ కష్టాలను ప్రత్యక్షంగా చూసిన వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి. కేసీఆర్ పోరాటం, ఆమరణ నిరాహార దీక్షను దగ్గరుండి చూశారు. 2001 నుంచి ఒడిదొడుకులు, రాష్ట్ర సాధనలో వ్యూహాలు, కృషి, జేఏసీ ఏర్పాటుకు సాక్ష్యం కాబట్టి.. ఒక పుస్తకం రాయాలని శ్రీనివాస్ రెడ్డిని కోరుతున్నాను. కేసీఆర్‌కు ఎంతో నమ్మకంగా పని చేశారు శ్రీనివాస్ రెడ్డి. కేసీఆర్ కూడా భావోద్వేగానికి లోనయ్యారు. వారికి తెలంగాణ భవన్‌లో, వరంగల్‌లో వీడ్కోలు సమావేశాలు ఏర్పాటు చేయాలని కేసీఆర్ ఆదేశించారని హరీశ్‌రావు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## రాజ్యాంగంపై చర్చకు పార్లమెంట్ రెడీ

ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో విపక్షాలు లేవనెత్తిన పలు అంశాలను చర్చించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం వల్ల కేంద్రం, విపక్షాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనకు తెరపడింది. ముఖ్యంగా లోక్‌సభలో సంభాల్ అంశం, బంగ్లాదేశ్ పరిస్థితులపై చర్చించేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. . ఈ సమావేశంపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. పార్లమెంటు ప్రతిష్టంభనపై కేంద్రం, విపక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చాయని... రేపటి నుంచి ఉభయ సభలు సజావుగా నడుస్తాయని ఆశిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా... పార్లమెంటు ఉభయ సభల్లో రాజ్యాంగంపై చర్చ జరగనుందని వెల్లడించారు. లోక్ సభలో డిసెంబరు 13, 14 తేదీల్లో... రాజ్యసభలో డిసెంబరు 16, 17 తేదీల్లో భారత రాజ్యాంగంపై చర్చ చేపడుతున్నట్టు కిరణ్ రిజిజు వివరించారు. రాజ్యాంగంపై మొదట లోక్ సభలో చర్చించాలన్న నిర్ణయానికి అందరూ ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. ఏదైనా అంశాన్ని లేవనెత్తాలనుకుంటే నోటీసు ఇవ్వడం ద్వారా మాట్లాడొచ్చని, అంతే తప్ప సభలో గందరగోళం సృష్టించే ప్రయత్నం మంచిది కాదని స్పీకర్ చెప్పారని వెల్లడించారు. స్పీకర్ ప్రతిపాదనకు అందరూ సమ్మతించారని తెలిపారు.

## గ్రేటర్ పరిధిలో సిక్స్‌లేన్ ఫ్లైఓవర్

### నెహ్రూ జులాజికల్ పార్క్ నుంచి
### అరాంఘర్ ఫ్లైఓవర్
### త్వరలో సీఎం చేతుల మీదుగా
### జాతికి అంకితం చేసే అవకాశం

హైదరాబాద్,డిసెంబర్8(తెలంగాణ వీణ):

ట్రాఫిక్ కష్టాలతో కునారిల్లుతున్న జంటనగరాల వాసులకు మరో శుభవార్త. నెహ్రూ జులాజికల్ పార్క్ నుంచి అరాంఘర్ సిక్స్ లేన్ ఫ్లైఓవర్%ొ% ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టు ఎట్టకేలకు పట్టాలెక్కబోతోంది. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభానికి సిద్ధమైంది. ఇది భాగ్యనగరంలోనే అతిపెద్ద రెండో ఫ్లైఓవర్. 24 మీటర్ల వెడల్పు, నాలుగు కిలోమీటర్ల పొడవైన ఈ ఫ్లైఓవర్ కోసం 636 కోట్ల రూపాయలు ఖర్చయింది. ఫ్లైఓవర్‌కు రెండువైపులా ఎనిమిది కిలోమీటర్ల సర్వీస్ రోడ్డు పూర్తి చేయడమే ప్రాజెక్టులో అతి పెద్ద సవాల్. అడ్డుగా ఉన్న నిర్మాణాలను కూల్చివేసి సర్వీస్ రోడ్‌ను చకచకా నిర్మిస్తున్నారు. ఫ్లైఓవర్ పనులు దాదాపుగా 90 శాతం పూర్తయ్యాయి. హెచ్‌ఎండీఏ ఉన్నతాధికారులతో కలిసి బల్దియా కమిషనర్ ఇటీవలే పనులను పర్యవేక్షించారు. నాలుగు రోజుల్లో సర్వం సిద్ధమై.. సీఎం చేతుల మీదుగా ప్రజలకు అంకితం అవుతుంది. నగరం అంతటా పట్టణాభివృద్ధిని పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన "ప్రజాపాలన%-%ప్రజా విజయోత్సవాలు" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కీలక ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించనున్నారు.

## వాజేడు ఎస్ఐ హరీశ్ ఆత్మహత్య

ములుగు, నవంబర్ 2 (తెలంగాణ వీణ):

ములుగు జిల్లా వాజేడు ఎస్ఐ హరీశ్ ఆత్మహత్య చేసుకున్నారు. ముళ్లకట్ట సమీపంలోని హరిత రిసార్ట్స్‌లో తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తున్నది. అయితే ఏటూరునాగారంలో ఎన్‌కౌంటర్ జరిగిన రాత్రే ఆయన సూసైడ్ చేసుకోవడంతో పలు అను మానాలు వ్యక్తమవు తున్నాయి. ఘటనా స్థలానికి చేరుకున్న ఉన్నత అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఏటూరునాగారం మండలం చెల్పాక-ఐలాపూర్ అటవీ ప్రాంతంలో ఆది వారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరు కొనసాగింది. ఇరువర్గాల మధ్య హోరాహోరీగా జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఇందులో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారు. రెండు ఏకే 47 తుపాకులతోపాటు మరో ఐదు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కాగా, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు మల్లయ్య ఉన్నారు. తెల్లవారుజామున 4 నుంచి 5 గంటల సమయంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్టు సమీప గ్రామాల ప్రజలు చెప్తున్నారు. చెల్పాక పంచాయతీ పరిధిలోని పోలుకమ్మ వాగు గొత్తికోయగూడేనికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న దట్టమైన అటవీ ప్రాంతం పుల్లలమెద తోగు సమీపంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది.

## కోకాకోలా కంపెనీని ప్రారంభించిన సీఎం రేవంత్

సిద్దిపేట,డిసెంబర్8(తెలంగాణ వీణ):

సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో రూ.1000 కోట్లతో నిర్మించిన కోకాకోలా కంపెనీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్లాంట్‌లో కలియతిరిగారు. కూల్ డ్రింక్ తయారీ వివరాలను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించడం ఇదే తొలిసారి. సీఎం వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ ఉన్నారు. సీఎం పర్యటన సందర్భంగా కంపెనీలోకి కాంగ్రెస్ నేత నర్సారెడ్డిని పోలీసులు అనుమతించకపోవడంతో కార్యకర్తలు ఆందోళనకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. కంపెనీ గేటు ధ్వంసం చేసి కార్యకర్తలు లోపలికి దూసుచ్చినట్లు సమాచారం.




## ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం

### అంబులెన్సులు ప్రారంభించిన సిం

హైదరాబాద్,డిసెంబర్8(తెలంగాణ వీణ):

ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆరోగ్య ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్ మార్గ్‌లోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో 108, 102 వాహనాలకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. 108 సర్వీసుల కోసం 136 అంబులెన్సులు, 102 సర్వీసుల కోసం 77 అంబులెన్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను ఇతర మంత్రులు, నేతలతో కలిసి సీఎం పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో 28 పారామెడికల్, 16 నర్సింగ్ కాలేజీలను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు. 33 ట్రాన్స్‌జెండర్ల క్లీనిక్‌లను ప్రారంభించడంతో పాటు 442 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, 24మంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు నియామక పత్రాలు అందజేశారు. మైత్రి ట్రాన్స్ క్లీనిక్‌లు ప్రతి గురువారం సేవలందించనున్నాయి. కొత్తగా ప్రారంభించిన వాటితో కలిపి రాష్ట్రంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల సంఖ్య 37కి పెరిగింది.



## మహిళా కానిస్టేబుల్ దారుణ హత్య

### కారుతో ఢీకొట్టి గొంతుకోసి హతమార్చిన తమ్ముడు
### రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో ఘటన
### నెలరోజుల క్రితమే ప్రేమ వివాహం చేసుకున్న నాగమణి

హైదరాబాద్,డిసెంబర్8(తెలంగాణ వీణ):

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో మహిళా కానిస్టేబుల్ నాగమణి హత్యకు గురయ్యారు. రాయపోలు నుంచి ఎండ్లగూడ వెళ్లే రహదారిపై ఈ ఘటన జరిగింది. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో నాగమణి విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఆమెకు వివాహం జరగ్గా, 10 నెలల క్రితం భర్తతో విడాకులయ్యాయి. అనంతరం నెల రోజుల క్రితం మరో వ్యక్తిని కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇది నచ్చని ఆమె సోదరుడు పకడ్బందీగా ప్లాన్ చేసి, డ్యూటీకి వెళ్తుండగా కార్‌తో ఢీ కొట్టి, వేట కొడవలితో నరికి హత్య చేశాడని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. '8 సంవత్సరాలుగా నేను నాగమణి ప్రేమించుకుంటున్నాం. మా ప్రేమ విషయం తెలిసి ఇంట్లో వాళ్లు నాగమణిని పట్టించుకోవడం మానేశారు. 2021లో ఆమెకు కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. అంతకుముందు 4 సంవత్సరాలు తను హాస్టల్?లోనే ఉంది. ఆ సమయంలో నేనే ఆమెకు కావాల్సిన అవసరాలు తీర్చి చదివించాను. కానిస్టేబుల్ జాబ్ వచ్చాక తల్లిదండ్రులు ఆమెకు దగ్గరయ్యారు. నవంబర్ 10వ తేదీన యాదగిరిగుట్టలో మేం పెళ్లి చేసుకున్నాం. పెళ్లి చేసుకున్న వెంటనే మాకు ప్రాణహాని ఉందని పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేశాం. మేం పెళ్లి చేసుకున్నప్పటి నుంచి మమ్మల్ని చంపుతామని నాగమణి కుటుంబసభ్యులు బెదిరిస్తూ వచ్చారు. ఈరోజు అనుకున్నట్టే నా భార్యను వాళ్ల తమ్ముడు చంపేశాడు. రాయపోల్ నుంచి హయత్?నగర్ బయలుదేరే ముందు నాకు ఫోన్ చేసింది. మా తమ్ముడు నన్ను చంపేస్తున్నాడు అంటూ ఫోన్ కట్ చేసింది. వెంటనే మా అన్నయ్యకు విషయం చెప్పాను. ఆయన వెళ్లేలోపే రక్తపు మడుగులో నాగమణి కొట్టుకుంటుంది.' అని నాగమణి భర్త శ్రీకాంత్ వివరించారు.

## ఉపముఖ్యమంత్రి పదవి రేసులో లేను

### షిండే తనయుడు శ్రీకాంత్ షిండే కీలక వ్యాఖ్యలు

ముంబై, నవంబర్ 2(తెలంగాణ వీణ):

మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి పదవిపై, కేంద్రమంత్రి పదవిపై ఆపద్ధర్మ సీఎం ఏక్‌నాథ్ షిండే తనయుడు శ్రీకాంత్ షిండే కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తగా ఏర్పడనున్న మహారాష్ట్ర ప్రభుత్వంలో తాను ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నట్లు వార్తలు వస్తున్నాయని, కానీ అందులో ఎలాంటి వాస్తవం లేదన్నారు. మహాయుతి ప్రభుత్వం కొలువుదీరడానికి ముందు రకరకాల ప్రచారం జరుగుతోందని, కానీ ఆ కథనాలు నిరాధారమైనవన్నారు. తన తండ్రి ఏక్‌నాథ్ షిండే అనారోగ్యం కారణంగా విశ్రాంతి తీసుకుంటున్నట్లు చెప్పారు. గత లోక్ సభ ఎన్నికల తర్వాత తనకు కేంద్రమంత్రిగా అవకాశం వచ్చిందని, కానీ పార్టీ కోసం పని చేయాలనే ఉద్దేశంతో తాను ఆ పదవిని నిరాకరించానని అన్నారు. పదవి కావాలనే కోరిక తనకు లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఎలాంటి మంత్రి పదవి రేసులో తాను లేనని స్పష్టం చేశారు. తమ పార్టీ కోసం, అలాగే తన నియోజకవర్గం కోసం పని చేస్తానన్నారు. కొత్త ప్రభుత్వంలో తాను పదవిని చేపడతాననే ప్రచారం ఇప్పటికైనా ఆగిపోతుందని భావిస్తున్నానన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి అద్భుత విజయం సాధించింది. సీఎం పదవి, మంత్రి పదవుల కేటాయింపులకు సంబంధించి చర్చల నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటు ఆలస్యమవుతున్నట్లుగా తెలుస్తోంది. అయితే ముఖ్యమంత్రి పదవి సీఎం ఫడ్నవీస్‌కు ఖరారైంది. ఈ నేపథ్యంలో షిండే తనయుడు డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టవచ్చని ప్రచారం సాగింది. ఈ నేపథ్యంలో ఆయన స్పందించారు.

## డాక్టర్ మూసా ఆలీ ఖాన్ కు
# అరుదైన గౌరవం

తెలంగాణ వీణ, హైదరాబాద్ :



మిర్యాలగూడ నటుడు నిర్మాత సామాజిక వేత్త డాక్టర్ మూసా ఆలీ ఖాన్ కు అరుదైన గౌరవం.ఈ కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ రంజిత్ ఆర్ కె కళా ఫౌండేషన్ చైర్మన్ విశ్వ ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన భారతీయ నాట్య కళా వైభవం కార్యక్రమం లో డాక్టర్ మూసా ఆలీ ఖాన్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.తన చేతుల మీదుగా అవార్డు గ్రహీతలకు అవార్డులు ప్రదానం జరిగింది.మిర్యాలగూడ వాసి నటుడు ,నిర్మాత డాక్టర్ మూసా ఆలీ ఖాన్ మాట్లాడుతూ ఈ సత్కారం ఈ గౌరవం కళాకారుల అభిమానం ఎన్నటికీ మరువలేనని ఇంకా బాధ్యతతో కళా రంగంలో తన వంతు కృషి చేస్తానని ఈ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టం గా భావిస్తు న్నానన్నారు.ఇంత గొప్ప కార్యక్రమం లో పాల్గొనడం గర్వంగా ఉందనీ,నన్ను వెన్నంటి ప్రోత్సహిస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా మరియు సినిమా జర్నలిస్టులకు సినిమా పిఆర్ ఓ లకు నాతోటి కళాకారులకు గాయనీ గాయకుల కు పుర ప్రముఖులకు సాహితీ ప్రియులకు సామాజిక మాధ్యమాల్లో నన్ను ఆశీర్వదిస్తూ ప్రోత్సహిస్తున్న వారందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు



# సర్వం కోల్పోయిన మాకు న్యాయం చేయండి

## ప్రజావాణిలో ముంపు గ్రామస్తుల దరఖాస్తులు

## - కొంత సమయం ఇవ్వండి న్యాయం చేస్తాం -అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్

తెలంగాణ వీణ సిద్ధిపేట

కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామమైన మామిడాల గ్రామస్తులు సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ కు వినతి పత్రం అందించారు.. కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామమైన మామిడి గ్రామస్తులు తమకు పరిహారం కింద ప్యాకేజీలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు రాలేదని సోమవారం సిద్ధిపేట కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ కు వినతి పత్రం అందజేశారు. వారు అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో మాట్లాడుతూ మాకు ఏడు సంవత్సరాలు నుండి రేపు మాపు అని టైం పాస్ చేస్తున్నారని , న్యాయంగా మాకు రావాల్సిన పరిహారాన్ని మాకు అందించాలని అడిషనల్ కలెక్టర్ ను కోరారు. ఇప్పటికీ చాలాసార్లు ఏడు సంవత్సరాల నుండి ఎమ్మార్వో ఆర్డీవో కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి మేము అలసిపోయామని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మా యందు కనికరపడి మాకు పరిహారం ఇప్పించాలని వారు అన్నారు. నెల రోజుల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం పూర్తి జరిగిన కలెక్టర్ కలవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మేము పుట్టిన స్థలం పాటలు సంపాదించిన



స్థలాన్ని కోల్పోయిన న్యాయం చేయరా అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో అనర్హులైన చాలామందికి ప్యాకేజీలు ఇల్లులు ఇచ్చారని అర్హులమైన మాకు ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మమ్మల్ని ప్రభుత్వం గుర్తించడం లేదని గ్రామంలోని పెద్ద మనుషులు వారికి సంబంధించిన వారికి మాత్రమే పరిహారం ఇప్పించారని వారు అన్నారు. న్యాయబద్ధంగా మేము పోరాడుతున్నామని మాకు కచ్చితంగా మాకు రావాల్సిన పరిహారం ప్యాకేజీలు ప్రభుత్వం అందించాలని వేడుకున్నారు. గ్రామం కాళీ చేసే సమయంలో అధికారుల మాటలు విని మేము కాళీ చేశామని అయినా కూడా మమ్మల్ని ఇప్పుడు గుర్తించడం లేదని వారు అన్నారు .గ్రామంలోని పెద్దమనుషులు మాకు న్యాయం చేయకుండా మమ్మల్ని కొండపోచమ్మ సాగర్లో ముంచారని బాధితులు వాపోయారు ఇప్పటికైనా మాకు న్యాయబద్ధంగా ప్యాకేజీలు ఇప్పించాలని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ అమీదుతో తో గోడు వెళ్లబుచ్చుకున్నారు ఈ సమస్యలను పరిష్కరిస్తాం. మమ్మల్ని నమ్మండి మేము అధికారులను జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్‌మీకు న్యాయంగా రావలసిన ప్యాకేజీలు ఇప్పిస్తామని ఈ విషయమై కలెక్టర్ తో మాట్లాడుతానని అన్నారు. మీ బాధలు మాకు తెలుసు అని గ్రామంలో ఉంటున్న ప్రతి ఒక్కరికి న్యాయంగా రావలసిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పరిహారం ఇప్పిస్తామని అడిషనల్ కలెక్టర్ అన్నారు

# రామాలయం టెంపుల్ నూతన ధర్మకర్తత్వ మండలి

తెలంగాణ వీణ/తార్నాక:

హాబ్సి గూడలోని రామాలయం టెంపుల్ నూతన ధర్మకర్తత్వ మండలి చైర్మన్ గా హబ్సిగూడ కు చెందిన చింతల బాబురావు ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం ఆయన ఆలయ ప్రాంగణంలో చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందమల్ల పరమేశ్వర్ రెడ్డి తో పాటు, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ సభ్యులు, ఆలయ పూజారులు, శ్రేయోభిలాషులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చింతల బాబురావు మాట్లాడుతూ కమిటీ సభ్యుల సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, తనపై ఉన్న నమ్మకంతో చైర్మన్ గా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్డు మెంబర్లు మర్లాడ రమాకాంత్ రెడ్డి, విపిన్ కుమార్ అగర్వాల్, ఆర్. ధర్మరాజు, ఎంబీ రాఘవేంద్ర ప్రసాద్, డోనర్లు రఘు సింగమనేని, అమరవాణి మేక తదితరులు పాల్గొన్నారు.



## ఓయూ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ గా నియామకమైన ప్రొ. కాశీంని కలిసి శుభాకాంక్షలు తెలిపిన...
## ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి

తెలంగాణ వీణ/ఓయూ:

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ గా నియామకమైన ప్రొ. కాశీంని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు అనంతరం ప్రిన్సిపాల్ గారికి హార్ధిక శుభాకాంక్షలు తెలియజేసిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ ఆర్ట్స్ కాలేజీలో అకాడమిక్ మరియు రీసెర్చ్ కార్యక్రమాలను సజావుగా సాగేలా చూడాలన్నారు. యూనివర్సిటీ లో చదువుకోవడానికి వచ్చేది ఎక్కువగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు పేద వారని అందువలన వారికి నాణ్యమైన విద్యను అందించడంలో ఎక్కడా రాజీపడవద్దని అన్నారు. అంతేకాకుండా రెగ్యులర్ గా విద్యార్థులకు తరగతులు జరిగేలా చూడాలన్నారు. విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దడంలో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాపారావు(ఎవిఎస్), పులిగంటి సురేష్, చరణ్, అరుణ్, నవీన్, చందు, ప్రకాష్, శ్రీనివాస్, మహేష్, ప్రశాంత్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# శబరిమలకు బయలుదేరిన గురుస్వాముల బృందం...

తెలంగాణవీణ కాప్రా :

కార్తీక మాస అయ్యప్ప స్వామి దీక్షను పూర్తి చేసుకున్న గురు స్వాములు లయన్ జ్యోతిర్మయ చారి, ఊల్లోజు శ్రీనివాస్ చారి,మోతె వెంకట్ రెడ్డి,గడ్డమీది బాలరాజ్ గౌడ్, మిట్టపల్లి విజయ్ గౌడ్, నిఖిల్, యశ్వంత్, కన్న స్వామీ రాహుల్, స్వాములు కమలానగర్ అయ్యేప్ప స్వామి ఆలయములో ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరినారు.ఇరుముడి కార్యక్రమనికి కుషాయిగూడ సర్కిల్ ఇన్స్పెక్టర్ అంజయ్య, ఎస్సై వెంకన్న, సునీల్ వర్మ, గురుస్వాములు బైరి భాస్కర్ గౌడ్, సుదర్శన్ , రేగళ్ల సతీష్ రెడ్డి, విశ్వకర్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కలకొండ బిక్షపతి, మహంకాళి నర్సింహా చారి,తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల రక్షణలో పోలీసులది గురుతరమైన బాధ్యత

తార్నాక:తెలంగాణ వీణ

శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు డిపార్టుమెంట్గా గురుతరమైన బాధ్యత అని లాలాపేట కార్తీక్ గార్డెన్ ఫంక్షన్ హాల్ యజమాని సి. విఠల్కుమార్ అన్నారు. తిరుమలగిరి పోలీసు స్టేషన్ సబ్ ఇన్సిపెక్టర్గా ఇటీవల రిటైర్ అయిన రామ్చంద్రారెడ్డిని పలువురు సోమవారం మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిసారు. పదవీ విరమణ పొందిన సందర్భంగా రామచంద్రారెడ్డిని శాలువాతో ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువు మాట్లాడుతూ సమాజంలో పోలీసులకు గొప్ప స్థానం ఉందన్నారు. ఇంత కాలం పోలీసుగా విధి నిర్వాహణలో ఎన్నో క్లిష్టమైన కేసుల చేధించడంలో రామ్చంద్రారెడ్డి సేవలను గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గౌడ్ శీను, టైగర్ రాజు, భోగ శ్రీనివాస్ తదితరులున్నారు.



# లక్ష దీప మహోత్సవం...

తెలంగాణ వీణ / కంటోన్మెంట్

కార్తీక మాసం చివరి అమావాస్య పురస్కరించుకొని న్యూ బోయిన్ పల్లి శివాలయం వీధి లో ని శివ పార్వతి ఆలయంలో లక్ష దీపాల మహోత్సవ కార్యక్రమం జరిగింది. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని వత్తులు వెలిగించారు. కంటోన్మెంట్ నియోజక వర్గ ఎమ్మెల్యే శ్రీ గణేష్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథులు గా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముప్పిడి మధుకర్, ప్రభుగుప్తా, రవీందర్ గుప్తా,బల్వంత్ రెడ్డి, స్థానికులు కొండల్ యాదవ్, అశోక్ మల్లారెడ్డి,పవన్, రాధా కృష్ణ,శ్రీనివాస్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే కోటా కింద అభివృద్ధి పనులు కోసం నిధులు కేటాయించుకోలేని అసమర్ధుడు

## ఎమ్మెల్యే మర్రి లిఏడాది కాలంలో నయా పైసా అభివృద్ధి పనులకు కేటాయించలేదు

## శ్వేత పత్ర విడుదల చేయాలి-కాంగ్రెస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ నేతలు ఆరోపణ.





**తెలంగాణ వీణ ,మల్కాజ్గిరి.**

ఎమ్మెల్యే కోటా కింద అభివృద్ధి పనుల కోసం నయా పైస నిధులు కేటాయించు కోలేని అసమర్ధుడు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అని మల్కాజిగిరి కార్పొరేటర్లు, కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. సోమవారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆనంద్ బాగ్ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్పొరేటర్ సీనియర్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా కార్పొరేటర్లు సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలుపొంది సంవత్సర కాలమైన మర్రి రాజశేఖర్ రెడ్డి ఒక నయాపై అభివృద్ధి చేయలేదని కేవలం వినతి పత్రాలకే పరిమితమయ్యారని తను చేసిన పని ఏమిటో శ్వేత పత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు .మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తెచ్చిన నిధులతోనే కొబ్బరికాయలు కొడుతూ తానే చేస్తున్నానని చెప్పుకుంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు .మైనంపల్లి హనుమంతరావు మౌలాలి కమాన్ ఆర్ యు బి పనులు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తెచ్చిన నిధుల తోటే కాకుండా ఇప్పుడు సంవత్సరంలో 21 కోట్లు అభివృద్ధి పనులకు తాను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్ జితేంద్రనాథ్ సీనియర్ నాయకులు వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్,బీకే శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, లక్ష్మీకాంత్ రెడ్డి, ఎస్ ఆర్ ప్రసాద్, బాబు, సత్యనారాయణ, రాందాస్ సంతోష్ ముదిరాజ్, నరేందర్ గౌడ్, సయ్యద్ మబ్బు,ఫరీద్, అధ్యక్షులు సంపత్ గౌడ్ వైనాల ప్రవీణ్, వినోద్ యాదవ్, ఇందిరా ప్రియదర్శిని ఆశ చెన్నారెడ్డి, చంద్రకాంత్ ఇస్తారి, కన్న, సిరిగిరి రాజు, బాలరాజు యాదవ్ ఆగమయ్య, వెంకటేశ్వరరావు, ఫారుక్, మంద భాస్కర్, చందు, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి యస్.జి. ఎఫ్ అండర్ 14 రగ్బీ బాల,బాలికల పోటీలలో మెదక్ జిల్లాకు మూడవ స్థానం

**తెలంగాణ వీణ, చేగుంట డిసెంబర్ 2**

గత నెల 30 నుండి ఈ నెల 2 వ తారీఖు వరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని స్టేడియం గ్రౌండ్ లో జరిగిన యస్.జి.ఎఫ్ అండర్ 14 బాల,బాలికల రగ్బీ పోటీలలో మెదక్ జిల్లా మూడవ స్థానం సాధించి కాంస్య పతకం గెలుచుకుందని మెదక్ జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు కరణం గణేష్ రవికుమార్ తెలిపారు.బాలికల విభాగంలో మూడవ స్థానం కోసం జరిగిన పోటీలలో 15-0 స్కోర్ తేడా తో కరీంనగర్ జట్టుపై గెలవగా,బాలుర విభాగంలో 10-0 స్కోర్ తేడాతో గెలుపొందారని ఆయన తెలిపారు.బాలికల టీమ్ లో కెప్టెన్ లాస్య,కావ్య,ప్రవస్వీ,దేవి,కల్పన,విలక్షణ,శ్రవనభార్గవి, నివేదిత,సాహితీ,శ్రావణి,అనురాధ,ఆశ్విత పాల్గొనగా,బాలుర విభాగంలో కార్తీక్,బాలు,దీక్షిత్, లక్ష్మణ్,నవదీప్,నందు, సాయితేజ,గణేష్, సాయినయన్, శ్రీరామ్,శివకుమార్ పాల్గొన్నారు.బాలికల టీమ్ కోచ్ గా కరణం మల్లీశ్వరి వ్యవహరించగా, మేనేజర్ గా ప్రవీణ్,బాలుర టీమ్ కోచ్ గా శ్రీనాథ్ వ్యవహరించగా మేనేజర్ గా నర్సింలు వ్యవహరించారు.మెదక్ జిల్లా బాల, బాలికల టీమ్ మూడవ స్థానం సాధించడం పట్ల మెదక్,సిద్దిపేట,సంగారెడ్డి జిల్లాల యస్.జి.ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు రమేష్,సౌందర్య,అమూల్యమ్మలు రాష్ట్ర రగ్బీ పోటీల బాలికల టీంకు అబ్సర్వర్ గా వ్యవహరించిన కిష్టయ్య హర్షం వ్యక్తం చేశారు.





# ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలపై వినతి..

## బిఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి...**

సికింద్రాబాద్ మారేడ్ పల్లి లోని జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.: గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడలో ఆర్టీసీ పైపుల నిర్మాణం జరుగుతుంది దానికోసం అవుట్లెట్ వెంట్ అలాగే మల్లికార్జున నగర్ లో అంతర్గత రోడ్ల నిర్మాణం తో పాటు ఈస్ట్ ఆనంద్ బాగ్ నుండి జట్స్ చౌరస్తా మీదుగా రెండు బాక్స్ డ్రైన్ లు నిర్మించాలని, తద్వారా వర్షాకాలంలో ముంపు ప్రాంతాలలో వరదనీరు ఇళ్లల్లోకి చేరకుండా నేరుగా బాక్స్ డ్రైన్ ద్వారా నీరు బయటికి వెళుతుందని, అలాగే గల్ఫ్ లింక్ కాలనీ , స్వర్ణాంధ్రకాలనీ డ్రైనేజీ సమస్యతో పాటు గౌతమ్ నగర్ డివిజన్లోని పలు సమస్యలను పరిష్కరించాలని జోనల్ కమిషనర్ కోరిన ఎమ్మెల్యే. కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీత యాదవ్ బి. ఆర్. ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ , మల్లికార్జున నగర్ కాలనీ వాసులు జైగిరి లక్ష్మీనరసింహస్వామి కాలనీవాసులు స్థానిక నాయకులు పాల్గొన్నారు



# చిల్కానగర్ డివిజన్ లోని దర్గాలో ఉర్స్ ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల

**తెలంగాణ వీణ, ఉప్పల్...**

చిలుకానగర్ డివిజన్లోని హజరత్ బదిరుద్దీన్ అహ్మద్ కబూల్ మదర్, హజరత్ జిందా షా మదర్ దర్గాలో ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉర్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ప్రత్యేక ప్రార్ధనలు, ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ బాబా ఆశీస్సులు అందరి పై ఉండాలని చిల్కానగర్ డివిజన్ ప్రజలు ఎల్లప్పుడూ సుఖశాంతులతో ఉండే విధంగా ఆ బాబా ఆశీస్సులు చిల్కానగర్ డివిజన్ ప్రజలపై ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు మహమూద్, అశోక్ చారి ,ఎండి.షఫీ, ఎండి. గౌస్, నర్సింగరావు , హమీద్ , శ్యామ్, మొదలగువారు పాల్గొన్నారు



# అయ్యప్ప స్వామి మాలదారులకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరిసంహ స్వామి దేవాలయం వారి చారిత్రక నిర్ణయం

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

తెలంగాణ లో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరిసంహ స్వామి దేవస్థానంవారు చారిత్రక నిర్ణయంగా అయ్యప్ప స్వామి మాలదారులకు మొట్టమొదటి సారిగా బుధ వారం ఉదయం 6గంటలకు స్వామి వారి గిరిప్రదక్షణను ప్రారంభిస్తున్నారు. గిరిప్రదక్షణ అనంతరం ఈ ఒక్కరోజు ఉదయం 7గంటల నుండి 8.45వరకు స్వాములలందరికి ప్రత్యేకంగా గర్భాలయ దర్శనం తో పాటు, ప్రత్యేక ప్రసాదం అందిస్తున్నారు. కావున ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరు.



# ఆర్యవైశ్యల అన్నప్రసాధవితరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

యాదగిగుట్ట పట్టణంలోని వైకుంఠ ద్వారం వద్ద యాదగిగుట్ట స్థానిక ఆర్యవైశ్యల ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ముందుగా వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి పూజ చేసి అన్నప్రసాధాన్ని ప్రారంభించారు.ఆ తర్వాత వచ్చిన యాదగిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి భక్తులకు, ప్రయాణీకులకు,స్థానికులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.





GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# సంక్రాంతికి కొత్త రేషన్ కార్డులు

## అర్హులైన వారికి మంజూరు చేస్తామన్న ఏపీ ప్రభుత్వం

**అమరావతి, నవంబర్ 2(తెలంగాణ వీణ):**

తెలుగు ప్రజలకు పెద్ద పండగైన సంక్రాంతికి ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని కోట్లాది కుటుంబాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరియనున్నాయి. ఓ వైపు ఆంధ్రప్రదేశ్?లోని కూటమి ప్రభుత్వం సంక్రాంతి పండగకు ప్రజలకు భారీ కానుకను ప్రకటించింది. రాష్ట్రంలోని అర్హులైన వారందరికీ రేషన్? కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించడంతో పాటు పాత ? కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించింది. ఈ మేరకు డిసెంబర్? 2వ తేదీ నుంచే అప్లికేషన్ల ప్రక్రియ ప్రారంభించింది. అర్హత ఉన్న వారు గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. వివరాలన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హత ఉన్న వారికి నూతన కార్డులను మంజూరు చేస్తారని వెల్లడించింది. ఈ మేరకు బడ్జెట్?ను? కూడా విడుదల చేసింది.

# ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు వీధి వ్యాపారుల చట్టాన్ని అమలు చేయాలి

**తెలంగాణ వీణ/హైదరాబాద్**

దిల్సుక్ నగర్ వెంకటాద్రి సర్వీస్ రోడ్డు లో ఉన్న విధి వ్యాపారులు అమ్ముకునే వస్తువులను ట్రాఫిక్ పోలీసులు తీసుకెళ్ళారు అక్కడ 150 మంది దాకా విధివ్యాపారులు వ్యాపారం చేసుకుంటూ కొన్ని సంవత్సరాలుగా వారి కుటుంబాలను పోచించు కుంటూ జీవనాధారం గడుపుతున్నారు జి హెచ్ ఎం సి సర్కిల్ మలక్ పెట్ వారు సర్వే చేసి విదివ్యాపారులు గా గుర్తించి అక్కడ ఉన్న స్ట్రీట్ వెండర్స్ కు గుర్తింపు కార్డ్స్ ఇచ్చారు క్రితం లో ట్రాఫిక్ పోలీసులు మరియు జి హెచ్ ఎం సి అధికారులు వారి జీవనోపాధికి ఇబ్బందులు కలిగిస్తున్నారని తెలంగాణ హైకోర్టు లో పిటిషన్ వేశారు హై కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ. చేసారు. జారీ చేసిన కాఫీ ని ట్రాఫిక్ పోలీస్ మలక్ పెట్ మరియు జి హెచ్ ఎం సి సర్కిల్ మలక్ పేట్ ఉప మున్సిపల్ కమిషనర్ గారికి ఇచ్చారు కావున తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకుండా విధివ్యాపారుల జీవనదారనికి ఆటంకం కలిగిస్తున్నారు విధి వ్యాపారుల చట్టం 2014,లో వచ్చినది చట్టం వచ్చి పది సంవత్సరాలు గడుస్తున్న విదివ్యాపారుల చట్టాన్ని పూర్తిగా ప్రభుత్వం అలాగే ప్రభుత్వ అధికారులు చట్టాన్ని అమలు చేయకపోవడం వల్ల విధివ్యాపారలు చేసుకొనే వారికి వారి




జీవనాధారం కోల్పోయే పరిస్థితి కలిగిస్తున్నారు అనడాని పై ఫోటోలు చూస్తే అర్ధమవుతుంది విధి వ్యాపారులకు ఉన్న చట్టాన్ని ప్రభుత్వం అలాగే ప్రభుత్వ అధికారులు విధీవ్యాపారుల కుటుంబాలు రోడ్డు పాలు కాకుండా వారి జీవనాధారం కు భద్రత కల్పించాలని విధి వ్యాపారులు ప్రభుత్వానికి అలాగే ప్రభుత్వ అధికారులకు తెలుపుతున్నారు వారికి ఉన్న స్ట్రీట్ వెండర్స్ చట్టం అమలు చేసి చట్టం లో ఉన్న సెక్షన్ 3(3) ప్రకారం టౌన్ వెండింగ్ కమిటి ఆధ్వర్యం లో విధ్ధివ్యాపారుల సర్వే చేసి వెండింగ్ జోన్లు ఏర్పాటు చేసి వెండింగ్ సర్టిఫికెట్ ఇచ్చేంతవరకు విధివ్యాపారం చేసుకొనే ఎ ఒక్క విధి వ్యాపారుల ను స్థాన భ్రంశం కానీ తొలగించడం చేయరాదు అని విధి వ్యాపారుల చట్టం లో ఉన్నది జి హెచ్ ఎం సి సర్కిల్ వారీగా టౌన్ వెండింగ్ కమిటి లు ఎర్పాటు చేసినారు ఈ కమిటి లో జి హెచ్ ఎం సి సర్కిల్ మున్సిపల్ కమిషనర్ గారు చైర్మన్ మరియు టౌన్ ప్లానింగ్ అధికారి,అసిస్టెంట్ మెడి కల్ ఆఫీసర్, ట్రాఫిక్ పోలీస్,మరియు వి దివ్యాపారుల అసోసియేషన్ సభ్యులు,రెసిడెన్షియల్ అసోసియేషన్ మెంబెర్స్ ఇతరులు కమిటి మెంబెర్స్ గా ఉంటారు ఈ కమిటి మీటింగ్ లో చర్చించి చట్టాన్ని కి అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలి విధి వ్యాపారుల జీవనాధారనికి భద్రత కలిపించాల్సిన బాధ్యత టౌన్ వెండింగ్ కమిటి బాధ్యత కమిటి మెంబెర్స్ పై ఉన్నది అని బాధితులు విది వ్యాపారులు చెపుతున్నారు అలా కాకుండా విది వ్యాపారుల చట్టాన్ని పూర్తిగా అమలు చేయకుండా అధికారులు ఇలా చేయడం తో మా బాధను ఎవ్వరికీ చెప్పుకోవాలని వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# కానిస్టేబుల్ హత్య కేసులో..

## కొత్త ట్విస్ట్



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 2 (తెలంగాణ వీణ):**

కానిస్టేబుల్ నాగమణి హత్యలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తొలుత పరువు హత్య అను కున్నప్పటికీ కారణాలు వేరే ఉన్నాయని తెలుస్తున్నది. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న నాగమణి సోమవారం ఉదయం హత్యకు గురయ్యారు. ఇది పరువు హత్య అని తొలుత భావించినప్పటికీ పోలీసుల విచారణలో ఆస్తి గొడవలే కారణమని తెలస్తున్నది. రాయపోల్‌కు చెందిన నాగమణి గత నెల 1న.. అదే గ్రామానికి చెందిన శ్రీకాంత్‌ను యాదగిరిగుట్టలో కులాంతర వివాహం చేసుకున్నది. అనంతరం వారు హయత్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. ఆదివారం సెలవు కావడంతో నాగమణి తన సొంత గ్రామానికి వెళ్లారు. అయితే సోమవారం ఉదయం స్కూటీపై డ్యూటీకి వస్తుండగా.. కారులో వెంబడించిన తమ్ముడు పరమేష్ ఆమెను ఢీకొట్టాడు. అనంతరం కొడవలితో మెడ నరికి చంపాడు. దీంతో అతడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. విచారిస్తున్నారు. ఈ క్రమంలో ఆస్తి కోసమే చంపినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. నాగమణికి తల్లిదండ్రులు లేకపోవడంతో పరమేశ్ అన్నీ తానే చూసుకున్నాడు. కాగా ఆమెకు ఇదివరకే వివాహమై విడాకుల కూడా అయ్యాయి. దీంతో తమ వారసత్వంగా వచ్చిన భూమిని మొదటి వివాహం తర్వాత తమ్ముడికి ఇచ్చేసింది. అయితే రెండో పెండ్లి చేసుకున్న తర్వాత.. ఆ భూమిలో వాటా ఇవ్వాలని గత కొంతకాలంగా తమ్ముడిపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తున్నది. దీంతో అక్కపై కోపంతో ఉన్న పరమేశ్ ఆమెను హత్యచేశాడు.

# ఆప్‌లో చేరిన ప్రముఖ ఎడ్యుకేటర్ అవధ్ ఓఝూ

**న్యూఢిల్లీ, నవంబర్ 2 (తెలంగాణ వీణ):**

ప్రముఖ ఎడ్యుకేటర్ అవధ్ ఓఝూ ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్, సీనియర్ నాయకుడు మనీష్ సిసోడియా సమక్షంలో ఓఝూ ఆప్ తీర్థం పుచ్చుకున్నారు. అర్వింద్ కేజ్రీవాల్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఓఝూ మీడియాతో మాట్లాడుతూ.. విద్య అనేది కుటుంబానికి, సమాజానికి, దేశానికి ఆత్మ లాంటి మాధ్యమమని అన్నారు. రాజకీయాల్లో చేరి విద్యాభివృద్ధికి కృషి చేసేందుకు తనకు అవకాశం కల్పించిన అర్వింద్ కేజ్రీవాల్‌కు, మనీష్ సిసోడియాకు అవధ్ ఓఝూ కృతజ్ఞతలు తెలిపారు. 'ఇవాళ నేను రాజకీయాల్లో అడుగుపెడుతున్న సందర్భంగా మీతో ఒక విషయం స్పష్టం చేయదల్చుకున్నాను. నేను రాజకీయాలు, ఎడ్యుకేషన్‌లో ఏదో ఒకటి మాత్రమే ఎంచుకోవాల్సి వస్తే కచ్చితంగా ఎడ్యుకేషన్‌నే ఎంచుకుంటాను' అని ఓఝూ చెప్పారు. రాజకీయాల్లో చేరడం ద్వారా విద్యాభివృద్ధికి కృషి చేయాలని తాను ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నానని ఓఝూ తెలిపారు. ఓఝూ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు రాసే అభ్యర్థులకు శిక్షణ ఇస్తుంటారు. ఆయన దగ్గర శిక్షణ తీసుకున్న ఎంతో మంది ఉద్యోగార్థులు పెద్దపెద్ద ఉద్యోగాల్లో ఉన్నారు.

# యాదాద్రి భువనగిరి నర్సింగ్ కాలేజీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య







**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం పగిడిపల్లి గ్రామంలోని పాత కలెక్టర్ కార్యాలయంలో నర్సింగ్ మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పాల్గొన్నారు.హైదరాబాద్ ఎన్టీఆర్ మర్గ్ లోని హెచ్ ఎండీఏ గ్రౌండ్స్ లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆరోగ్య ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సభ సమావేశాన్ని వీక్షించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.కార్యక్రమ చివర లో విద్యార్థుల తో కలసి కొవ్వొత్తుల వెలిగించి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య . మాట్లాడుతూ ఆరోగ్య శాఖలో 7,774 పోస్టులు భర్తీ చేశారన్నారు.ప్రజాపాలన దినోత్సవం వేడుకల్లో మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఉత్సవాలను చేపట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు 28 పారమెడికల్ కాలేజీలు,16 నర్సింగ్ కాలేజీలు,32 ట్రాన్స్ జెండర్ క్లినిక్ లు ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారన్నారు.అనారోగ్యంతో ఎవరు అప్పుల పాలు కావద్దని,ప్రభుత్వం అందించే వైద్యం పై నమ్మకం పెంచడం ప్రభుత్వ లక్ష్యంమన్నారు.పేద వారికోసం 10లక్షలు ఆరోగ్యశ్రీ ని పెంచారు. యాదాద్రి మెడికల్ కాలేజీలో 50 సీట్లు నర్సింగ్ కాలేజీకి 60 సీట్లు కేటాయించడం జరిగిందన్నారు.

# లాలాగూడ ఇన్స్ పెక్టర్ రఘు బాబు ను సన్మానించిన విజయపురి కాలనీ యూత్ నాయకులు

**తెలంగాణ వీణ, హైదరాబాద్ డిసెంబర్ 2...**

ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన లాలాగూడ ఇన్స్ పెక్టర్ రఘుబాబును విజయపురి కాలనీ యూత్ అసోసియేషన్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయపురి కాలనీ యూత్ నాయకులు షారుఖ్, మనోజ్, శివ, తమిమ్, హైదర్, అనాస్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా హెూమం పూజలు

## ముఖ్య అతిథులు గా ఎమ్మెల్యే శ్రీ గణేష్..

## బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్..

**తెలంగాణ వీణ / కంటోన్మెంట్**

కంటోన్మెంట్ ఒకటో వార్డు బోయిన్ పల్లి లో ని రేణుక ఎల్లమ్మ, గడి మైసమ్మ దేవాలయాల్లో సోమవారం అమ్మవారి ప్రతిష్ఠాపనోత్సవాలు,హెూమం పూజలు నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. బుధవారం విగ్రహ ప్రాణ ప్రతిష్ట, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని , స్థానికులు ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకోవాలని జంపన ప్రతాప్ కోరారు.. ఈ కార్యక్రమంలో కొండల్ యాదవ్, ముఖేష్ యాదవ్, క్రాంతి,అరుణ్ యాదవ్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రం వైఖరికి నిరసనగా మళ్లీ రైతుల పోరుబాట

**న్యూఢిల్లీ, నవంబర్ 2 (తెలంగాణ వీణ):**

కేంద్రం వైఖరికి నిరసనగా రైతులు మళ్లీ పోరుబాట పట్టారు. తమ డిమాండ్ల విషయంలో మోదీ సర్కారు నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టేందుకు మరోసారి కదం తొక్కారు. తమ డిమాండ్ల సాధన కోసం నేడు పార్లమెంట్ కాంప్లెక్స్ ముట్టడికి రైతు సంఘాల నేతలు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ ఉదయం యూపీ రైతులు నోయిడా నుంచి ఢిల్లీకి మార్చ్ నిర్వహించారు. రైతుల ఆందోళనతో సరిహద్దు వద్ద ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. రైతుల పాదయాత్రతో భారీగా ట్రాపిక్ జామ్ ఏర్పడింది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధతతో పాటు పలు డిమాండ్లపై రైతులు చాలాకాలంగా ఆందోళన చేస్తున్నా కేంద్రం స్పందించడం లేదు. వారితో చర్చలకు సైతం సుముఖత చూపడం లేదు. దీంతో కేంద్రం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రైతుల డిమాండ్ల సాధనకు ఈ నెల 6న దేశ రాజధాని ఢిల్లీకి పాదయాత్ర నిర్వహించాలని పంజాబ్‌కు చెందిన రైతు నేత శర్వణ్ సింగ్ పంధేర్ పిలుపునిచ్చారు. దేశంలోని రైతులందరూ వారివారి నేతలు, సంఘాల ఆధ్వర్యంలో పాదయాత్రగా ఢిల్లీకి కదిలి రావాలని కోరారు. సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర), కిసాన్ మజ్దూర్ మోర్చా (కేఎంఎం) ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీని భద్రతా దళాలు ఫిబ్రవరి 13న నిలిపివేయడంతో వారు పంజాబ్, హర్యానా సరిహద్దుల్లోని శంభు, ఖనౌరి ప్రాంతాల్లో నిలిచిపోయారని పంధేర్ ఆదివారం మీడియా సమావేశంలో చెప్పారు. శంభు, ఖనౌరిలలో రైతులు 293 రోజుల నుంచి ఆందోళన చేస్తున్నారన్నారు.



# కేకేఆర్ కెప్టెన్సీ రేసులో రహానె ముందంజ

## ఢిల్లీ కెప్టెన్సీ రేసు నుంచి కేఎల్ రాహుల్



ఐపీఎల్ సీజన్లలో కెప్టెన్ల కోసం చాలా జట్లు గందరగోళానికి గురవుతున్నాయి. ఇప్పుడు కోల్‌కతా నైట్ రైడర్స్ కూడా అదే సమస్యను ఎదుర్కొంటోంది. గత సీజన్ వరకు జట్టుకు నాయకత్వం వహించిన శ్రేయస్ అయ్యర్‌ను జట్టును తప్పించి, కొత్త కొత్త కెప్టెన్ కోసం అన్వేషిస్తోంది. వేలంలో కోల్‌కతా యాజమాన్యం వెంకటేశ్ అయ్యర్‌ను భారీ మొత్తమైన రూ.23.75 కోట్లకు కొనుగోలు చేయగా, అజింక్య రహానేను రూ.1.5 కోట్ల బేస్ ప్రైజ్‌తో సొంతం చేసుకుంది. తొలుత కెప్టెన్సీ బాధ్యతలు వెంకటేశ్ అయ్యర్‌కు అప్పగిస్తారని భావించినా, అనుభవం ఉన్న రహానె వైపు ఫ్రాంచైజీ మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. టీమిండియాకు పలు సార్లు నాయకత్వం వహించిన రహానె, తన నైపుణ్యాన్ని ఇప్పటికే నిరూపించాడు. ప్రస్తుతం రంజీ ట్రోఫీలో ముంబయి జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. అతని అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని, రహానెకు కెప్టెన్సీ బాధ్యతలను అప్పగించేందుకు కోల్‌కతా 90 శాతం నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. వెంకటేశ్ అయ్యర్ కూడా కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాడు. అయితే అతడిని వైస్ కెప్టెన్‌గా ఉంచి, రహానెకు పూర్తిస్థాయి నాయకత్వం అప్పగించాలనే ఆలోచనలో కేకేఆర్ యాజమాన్యం ఉన్నట్లు తెలుస్తోంది. ఒక మీడియా కథనం ప్రకారం రహానెను కెప్టెన్సీకి ఎంపిక చేయడం కోసం ప్రత్యేకంగా వేలంలో కొనుగోలు చేసినట్లు ఫ్రాంచైజీ వెల్లడించింది. జట్టులో ఆటగాళ్లకు మార్గనిర్దేశం చేయడంలో రహానే అనుభవం కీలకంగా మారనుంది. మరి కేకేఆర్ ఈ కీలక నిర్ణయాన్ని అధికారికంగా ఎప్పుడు ప్రకటిస్తుందో వేచి చూడాల్సి ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 మెగా వేలం తర్వాత, ఇప్పుడు చాలా జట్ల ముందు ఉన్న అతిపెద్ద సవాలు ఏంటంటే.. తమ జట్టుకు కెప్టెన్‌గా ఎవరిని చేయాలి? అంటూ వినిపిస్తోన్న ప్రశ్నలు. ఈ క్రమంలో ప్రస్తుతం కెప్టెన్ కోసం వెతుకుతున్న జట్లను ఓసారి పరిశీలిస్తే.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ ముందున్నాయి. మిగతా జట్లైనా సన్‌రైజర్స్ హైదరాబాద్ (పాట్ కమిన్స్), చెన్నై సూపర్ కింగ్స్ (రుతురాజ్ గైక్వాడ్), గుజరాత్ టైటాన్స్ (శుభ్‌మన్ గిల్), ముంబై ఇండియన్స్ (హార్దిక్ పాండ్యా), రాజస్థాన్ రాయల్స్ (సంజూ శాంసన్) జట్లకు మాత్రమే కెప్టెన్లు ఉన్నారు. ఇక ఢిల్లీ క్యాపిటల్స్ విషయానికి వస్తే.. జట్టులో కేఎల్ రాహుల్, ఫాఫ్ డు ప్లెసిస్ కెప్టెన్సీ మెటీరియల్‌తో సిద్ధంగా ఉన్నారు. అక్షర్ పటేల్ కూడా కెప్టెన్సీకి పోటీదారుగా నిలిచాడు. అయితే, ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కెప్టెన్సీపై ఇప్పటి వరకు ఉత్కంఠ నెలకొంది. అక్షర్ పటేల్ (16.50 కోట్లు), కుల్దీప్ యాదవ్ (13.25 కోట్లు), ట్రిస్టన్ స్టబ్స్ (10 కోట్లు), అభిషేక్ పోరెల్ (4 కోట్లు)లను ఢిల్లీ క్యాపిటల్స్ తన వద్ద ఉంచుకుంది. ఐపీఎల్ వేలంలో ఢిల్లీ జట్టు కేఎల్ రాహుల్‌ను రూ.14 కోట్లకు కొనుగోలు చేసింది.

# షమీకి బీసీసీఐ కండీషన్స్!

ఆస్ట్రేలియాలో జరుగుతున్న బోర్డర్–గావస్కర్ ట్రోఫీలో ఆడాలని ఉవ్విలూరుతున్న భారత పేసర్ మహ్మద్ షమీకి బీసీసీఐ బిగ్ షాక్ ఇచ్చింది. ఇటీవలే గాయం నుంచి కోలుకున్న షమీ.. రెండో టెస్టు నాటికి ఆసీస్‌లో అడుగుపెట్టబోతున్నాడంటూ వార్తలొచ్చాయి. అయితే దీనిపై తాజాగా స్పందించిన బీసీసీఐ ఇప్పుడే షమీని ఆసీస్ పంపించట్లేదని తెలిపింది. కానీ షమీ వెళ్లేందుకు సిద్ధంగా ఉంటే.. తాము పెట్టిన రెండు కండీషన్లను పూర్తి చేస్తేనే పంపిస్తామని, ఇందుకు డెడ్‌లైన్ కూడా పెట్టినట్లు తెలుస్తోంది. ఈ మేరకు 'షమీని వైద్య బృందం పరిశీలిస్తోంది. అతను బౌలింగ్ తీరును గమనిస్తోంది. రంజీ ట్రోఫీ, సయ్యద్ ముస్తాక్ ట్రోఫీ మ్యాచుల్లో షమీ బౌలింగ్‌పై ఫోకస్ చేశాం. మెడికల్ టీమ్ నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తేనే షమీ ఫ్లైట్ ఎక్కే ఛాన్స్ ఉంది. టీ20ల్లో 4 ఓవర్ల ఆధారంగా అతడి ఫిట్‌నెస్‌పై నిర్ణయం తీసుకోలేం' అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. ఇక షమీని జట్టులోకి డైరెక్ట్ గా తీసుకోవాలంటే రెండు టెస్టులు పాస్ కావాలి. డిసెంబర్ రెండో వారంలోపే పూర్తి చేయాలి. డిసెంబర్ 14 వరకు బరువు తగ్గాలి. పూర్తి ఫిట్‌నెస్ సాధించాలి. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ దగ్గరలో ఉన్నందున అతనిపై ఒత్తిడి పడకుండా చూడాలని భావిస్తున్నామని తెలిపారు. ఇక రంజీ ట్రోఫీ, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో షమీ మెరుగైన ప్రదర్శన చేశాడు.



# కిందపడి మరీ సిక్సర్ బాదిన పూరన్

టీ20ల్లో అత్యంత ప్రమాదకర బ్యాటర్లలో వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ నికోలస్ పూరన్ ఒకరు. ఈ ఎడమ చేతి వాటం బ్యాటర్‌కు సునాయాసంగా సిక్సర్లు సాధించే సామర్థ్యం సొంతం. ఇప్పటికే యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ పలు రికార్డులు బ్రేక్ చేశాడు. అయితే అబుదాబి టీ10 లీగ్‌లో ఓ బంతిని పూరన్ వినూత్నంగా స్టాండ్స్‌కు తరలించాడు. తన శైలికి విరుద్ధంగా టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ తరహాలో స్కూప్ షాట్‌తో సిక్సర్ బాదాడు. అబుదాబి లీగ్‌లో దక్కన్ గ్లాడియేటర్స్ తరఫున ఆడుతున్న పూరన్.. మోరిస్విల్లే సాంప్ ఆర్మీతో జరిగిన క్వాలిఫయిర్–1లో 33 బంతుల్లో 72 పరుగులు సాధించి జట్టుకు విజయాన్ని అందించాడు. 4 ఫోర్లు, 5 సిక్సర్లు బాదాడు. అయితే అవుట్‌సైట్ ఆఫ్ స్టంప్ మీదుగా మహ్మద్ జహీద్ వేసిన ఫుల్ టాస్‌ను పూరన్ కిందపడి మరీ ఫైన్ లెగ్ మీదుగా సిక్సర్ బాదడం విశేషం. పంత్ కూడా కింద పడుతూ బంతిని బౌండరీలకు తరలిస్తుంటాడు. ఇటీ వల ఆస్ట్రేలియాతో జరిగన తొలి టెస్టులోనూ పంత్ ఇదే తరహాలో సిక్సర్ బాదాడు. ప్యాట్ కమిన్స్ ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ వైపుగా వేసిన బంతిని పంత్.. డీప్ బ్యాక్‌వర్డ్ స్క్వేర్ మీదుగా స్కూప్ షాట్‌తో సిక్సర్ సాధించాడు. ఈ క్రమంలో అదుపుతప్పి కింద పడ్డాడు. కాగా, ఈ ఇద్దరు హిట్టర్లు ఐపీఎల్‌లో ఒకే జట్టుకు ఆడ నుండటం విశేషం. లక్నో సూపర్ జెయింట్స్ తరఫున బరిలోకి దిగనున్నారు. పంత్ కోసం లక్నో ఫ్రాంచైజీ రూ.27 కోట్లు వెచ్చించి సొంతం చేసుకుంది. ఐపీఎల్ వేలం చరిత్రలో అత్యంత గరిష్ఠ ధర పలికిన ప్లేయర్‌గా పంత్ నిలిచాడు. మరోవైపు పూరన్ కోసం రూ.21 కోట్లు వెచ్చించి లక్నో రిటైన్ చేసుకుంది.



# అత్యంత గొప్ప బౌలర్‌గా బుమ్రా ఎదుగుతున్నాడు

### అతనితో వచ్చే సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధమవుతున్నాం

### జస్‌ప్రీత్ బుమ్రాపై ట్రావిస్ హెడ్ ప్రశంసల జల్లు

పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమిండియా చేతిలో ఆస్ట్రేలియా 295 పరుగుల తేడాతో ఓటమిపాలైన విషయం తెలిసిందే. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ రేసులో నిలవాలంటే భారత్‌తో పాటు ఆసీస్‌కు ఈ సిరీస్ ఎంతో కీలకం. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియాను 150 పరుగులకే ఆలౌట్ చేసినప్పటికీ.. భారత బౌలర్ల ముందు తమ బ్యాటర్లు నిలవలేక మ్యాచ్‌పై ఆస్ట్రేలియా పట్టు చేజార్చుకుంది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి సెంచరీలు బాదడంలో బౌలర్లు నిస్సహాయంగా కనిపించారు. అనంతరం కొండంత లక్ష్యాన్ని ఛేదించలేక బ్యాటర్లు చతికిలపడ్డారు. ఈ నేపథ్యంలో అడిలైడ్ వేదికగా జరిగే రెండో టెస్టులో విజయం సాధించి అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ ఆధిక్యాన్ని సమం చేయాలని ఆస్ట్రేలియా ఉవ్విళూరుతోంది. డిసెంబర్ 6 నుంచి పింక్ బాల్‌తో జరగనున్న ఈ డే/నైట్ టెస్టు భారత కాలమాన ప్రకారం ఉదయం 9.30 గంటలకు మొదలవుతుంది. ఈ నేపథ్యంలో అడిలైడ్ లోకల్ బాయ్ ట్రావిస్ హెడ్ మాట్లాడుతూ... జస్‌ప్రీత్ బుమ్రాపై ప్రశంసల జల్లు కురిపించాడు. "అత్యంత గొప్ప బౌలర్‌గా బుమ్రా ఎదుగుతున్నాడు. అతనితో వచ్చే సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధమవుతున్నాం. అతనికి వ్యతిరేకంగా ఆడటం గొప్ప విషయం. వెనక్కి తిరిగి చూసి..కెరీర్‌లో బుమ్రాను ఎదుర్కొన్నామని మనవళ్లతో చెప్పడం ఎంతో బాగుంటుంది. మరికొన్ని సార్లు మాత్రమే అతన్ని సవాల్‌గా ఎదుర్కోవాలని ఆశిస్తున్నా" అని ట్రావిస్ హెడ్ పేర్కొన్నాడు. గాయం కారణంగా హేజిల్‌వుడ్ దూరమవ్వడం తమ జట్టుకు ప్రతికూలాంశమని ట్రావిస్ హెడ్ అన్నాడు. పక్కటెముకుల గాయం కారణంగా రెండో టెస్టుకు హేజిల్‌వుడ్ దూరమైన విషయం తెలిసిందే. పెర్త్ టెస్టులో ట్రావిస్ హెడ్ మినహా మిగిలిన బ్యాటర్లు ఎవరూ సత్తాచాటలేకపోయారు. రెండో ఇన్నింగ్స్‌లో హెడ్ 101 బంతుల్లో 89 పరుగులు చేశాడు. కాగా, బుమ్రా తొలి ఇన్నింగ్స్‌లో అయిదు, సెకండ్ ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు తీశాడు.



# ఫుట్‌బాల్ టోర్నమెంట్లో అభిమానుల మధ్య ఘర్షణ

### వందమందికి పైగా మృతి, మృతుల సంఖ్య పెరిగే అవకాశం

గినియాలో మిలిటరీ జుంటా నేత మమాడి దౌంబోయ గౌరవార్థంగా ఎన్‌జెరెకోర్‌లో ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ మ్యాచ్‌లో అభిమానుల మధ్య ఘర్షణ చెలరేగడంతో దాదాపుగా వందమందికి పైగా మృతి చెందారు. ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. గినియా మిలిటరీ జుంటా నేత మమాడి దౌంబోయ గౌరవార్థంగా ఓ టోర్నమెంట్ నిర్వహించారు. అసలేం జరిగిందంటే.. సెప్టెంబర్ 2021 తిరుగుబాటులో అధికారాన్ని చేజిక్కించుకుని, తనను తాను అధ్యక్షుడిగా ప్రకటించుకున్న గినియా జుంటా నాయకుడు మామాడి డౌంబౌయా గౌరవార్థం జెరెకొరె నగరంలో ఓ ఫుట్ బాల్?టోర్నమెంట్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఓ మ్యాచ్ జరిగింది. అయితే ఈ మ్యాచ్‌లో రిఫరీ తీసుకున్న నిర్ణయం వివాదస్పదంగా మారింది. రిఫరీ నిర్ణయానికి వ్యతిరేకిస్తూ ఓ జట్టు అభిమానులు మైదానంలోకి దూసుకొచ్చారు. మరోవైపు అవతల జట్టు అభిమానులు కూడా ప్రతిదాడి చేయడానికి గ్రౌండ్‌లో అడుగుపెట్టారు.ఇది చివరికి మారణ హోమంగా మారింది. ఇరు జట్ల అభిమానులు మధ్య మొదలైన గొడవ వీధుల్లోకి వ్యాపించింది. తీవ్ర హింసాత్మకంగా మారింది. సమీపంలో ప్రాంతమంతా రక్తసిక్తంగా మారింది. ఇరు జట్ల అభిమానులు దగ్గరలోని పోలీస్ స్టేషన్‌ను కూడా ధ్వంసం చేశారు. దానికి నిప్పంటించారు. "ఆసుపత్రిలో, దాని చుట్టూ కనుచూపు మేరలో మృతదేహాలు వరుసగా ఉన్నాయి. క్షతగ్రాతులు భారీ సంఖ్యలో ఉన్నారు. మార్చురీ నిండిపోయింది. సుమారు 100 మంది చనిపోయారు" అని స్థానిక వైద్యుడు తెలిపారు.



## సెంచరీతో దుమ్మురేపిన మహ్మద్ అమన్



షార్జా క్రికెట్ స్టేడియం క్రికెట్ స్టేడియంలో అండర్–19 ఆసియా కప్ 2024 ఎనిమిదో మ్యాచ్‌లో టీమిండియా జపాన్‌తో తలపడుతోంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు మహ్మద్ అమన్ అజేయ సెంచరీతో నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 339 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో అమన్‌తో పాటు వసైకర్ ఆయుష్ మ్మత్రే, కేపీ కార్తికే అర్ధ సెంచరీలు చేశారు. అతనితో పాటు జట్టులోని ఇతర బ్యాట్స్‌మెన్‌ల సహకారంతో జట్టు స్కోరు 300 దాటింది. ఈ మ్యాచ్‌లో జపాన్ టాస్ గెలిచి భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. తదనుగుణంగా ఆయుష్ మ్రే, వైభవ్ సూర్యవంశీ మరోసారి టీమ్ ఇండియాకు ఓపెనర్లుగా నిలిచారు. పాకిస్థాన్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో శుభారంభం అందించడంలో విఫలమైన ఈ జోడీ జపాన్‌పై తొలి వికెట్‌కు 65 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. కానీ, వైభవ్ సూర్యవంశీ శుభారంభాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. పాకిస్థాన్‌పై సింగిల్‌తో పెవిలియన్ చేరిన వైభవ్ సూర్యవంశీ జపాన్‌పై 23 పరుగులు చేశాడు. ఆయుష్ మ్మత్రే కూడా 54 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అయితే, అతను కొన్ని ఓవర్ల తర్వాత తన వికెట్‌ను కోల్పోయాడు. మూడో స్థానంలో వచ్చిన ఆండ్రీ సిద్ధార్థ్ 35 పరుగుల వద్ద పెవిలియన్ చేరగా, కేపీ కార్తికేయ 49 బంతుల్లో 57 పరుగులు చేశాడు. ఈ క్రమంలో దిగిన నిఖిల్ కుమార్ 17 బంతుల్లో 12 పరుగులు చేశాడు. ఒక దశలో భారత్ 46 ఓవర్లు ముగిసే సరికి 6 వికెట్ల నష్టానికి 289 పరుగులు చేసింది. ఆ తర్వాత హార్దిక్ రాజ్, మహ్మద్ అమన్ చివరి 4 ఓవర్లలో 50 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. చివరగా, మహ్మద్ అమన్ 118 బంతుల్లో 7 ఫోర్లతో అజేయంగా 122 పరుగులు చేయగా, హార్దిక్ రాజ్ 12 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సర్లతో 25 పరుగులు చేశాడు. జపాన్ తరఫున కీఫర్ యమమోటో–లేక్, హ్యూగో కెల్లీ చెరో 2 వికెట్లు తీయగా, ఆరవ్ తివారీ, చార్లెస్ హింజ్‌లు తలో వికెట్ తీశారు.


తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
సినిమా
03 మంగళవారం డిసెంబర్ 2024




# అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే శ్రీలీల సందడి


టాలీవుడ్ హీరో బాలకృష్ణ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న పాపులర్ టాక్ షో అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే. సీజన్ 4లో ప్రతీ ఎపిసోడ్‌కు ఎంటర్‌టైన్ మెంట్ డోస్ పెంచుతూ వెళ్తున్నాడు. ఇప్పటివకే పలువురు సెలబ్రిటీలు సందడి చేయగా.. తాజాగా శ్రీలీల, నవీన్ పొలిశెట్టితో కొత్త ఎపిసోడ్ చేసింది బాలకృష్ణ టీం. ఎపిసోడ్ 6 ప్రోమోను విడుదల చేశారు. మీరు ఎమ్మెల్యే..నేను ఎమ్మెల్యే.. మీరు మెంబర్ ఆఫ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ.. నేను మెంబర్ ఆఫ్ లాస్ట్ బెంచ్ అసోసియేషన్.. అంటూ ఫన్ టైమింగ్ కామెడీతో షురూ అయింది ప్రోమో. రియల్ లైఫ్‌లో చిట్టీ దొరికిందా..? అని నవీన్ పొలిశెట్టి అడిగాడు బాలకృష్ణ. డేట్‌కు వెళ్దామన్నామనుకో ఏ యాక్టర్‌ను తీసుకొని వెళ్తామని అడిగితే.. మనం ఇప్పటికే డేట్‌లో ఉన్నామంటున్నాడు నవీన్ పొలిశెట్టి. బాలయ్యతో శ్రీలీల, నవీన్ పొలిశెట్టి సరదా చిట్‌చాట్, ఆటపాటతో సాగుతున్న సీజన్ 4 ఎపిసోడ్ 6 ప్రోమో నెట్టింట వైరల్ అవుతోంది. ఫుల్ ఎపిసోడ్ డిసెంబర్ 6న విడుదల కానుంది. ఇప్పటికే ఈ షోలో ఏపీ సీఎం నారాచంద్రబాబునాయుడు, మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, కోలీవుడ్ స్టార్ అల్లు అర్జున్ సందడి చేశారని తెలిసిందే.






## ఆ డైరెక్టర్‌తో చిరంజీవి మెగా ప్రాజెక్టు

ఒక్క సినిమా డైరెక్ట్ చేసిన వశిష్టకు, తన సినిమాను డైరెక్ట్ చేసే ఛాన్స్ ఇచ్చేశారు చిరంజీవి. ఆ సినిమానే 'విశ్వంభర'. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. ఇదిలావుంటే.. 'విశ్వంభర' తర్వాత మరో కుర్ర డైరెక్టర్‌తో సినిమా చేయనున్నారట చిరంజీవి. తనెవరో కాదు, 'దసరా'తో నానికి భారీ విజయాన్ని ఇచ్చిన శ్రీకాంత్ ఓదెల. ప్రస్తుతం నానితోనే 'ప్యారడైజ్' అనే సినిమా చేస్తూ బిజీగా ఉన్నారు శ్రీకాంత్. ఈ సినిమా తర్వాత మెగా మూవీకి ఆయన రెడీ అవుతారనేది లేటెస్ట్ న్యూస్.



## రాజమౌళి.. మహేష్‌బాబు బిజీ..బిజీ : నమ్రత

హాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ 'ముఫాసా- ది లయన్ కింగ్'. 2019లో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం 'ది లయన్ కింగ్' సినిమాకు ఈ చిత్రం ప్రీక్వెల్‌గా వస్తుంది. ఈ సినిమా డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా ఇంగ్లిష్, హిందీ, తెలుగు, తమిళం భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది. అయితే ఈ సినిమాకు తెలుగు వెర్షన్‌లో అగ్ర హీరో మహేశ్‌బాబు వాయిస్ ఓవర్ ఇస్తున్న విషయం తెలిసిందే. ఇందులో ప్రధాన పాత్ర అయిన 'ముఫాసా'కి బాలీవుడ్‌లో షారుఖ్ ఖాన్ వాయిస్ ఓవర్ ఇవ్వగా.. తెలుగులో మహేశ్ తన గాత్రాన్ని అందించారు. అయితే ఈ మూవీ విడుదల తేదీ దగ్గరపడటంతో ప్రమోషన్స్‌లో భాగంగా సినిమా పోస్టర్‌ని ఆదివారం హైదరాబాద్‌లో లాంచ్ చేశారు. ఇక ఈ వేడుకకు మహేశ్‌బాబు సతీమణి నమ్రతా శిరోద్కర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నమ్రత మాట్లాడుతూ.. మహేశ్ ప్రస్తుతం రాజమౌళి సినిమాతో బిజీగా ఉన్నాడు. అందుకే ఈ వేడుకకు రాలేకపోయాడు. ఇది అనుకోకుండా జరిగింది. ఇది ఫ్యామిలీ ఎమోషనల్ రైడ్. మహేశ్ చాలా ఎంజాయ్ చేస్తూ డబ్బింగ్ చెప్పారు. తప్పకుండా అందరికీ నచ్చుతుందని తెలిపారు. దిగ్గజ దర్శకుడు రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో ఓ సినిమా తెరకెక్కనున్న విషయం తెలిసిందే. %యూవీదీ%29గా వస్తున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే పట్టాలెక్కనుంది.



## నేనేం ఐటమ్ గర్ల్‌ను కాదు.. : తమన్నా

రజనీకాంత్ 'జైలర్'లో 'వా.. కావాలయ్యా.. దా.. దా..' అంటూ ఐటమ్ నంబర్లో చెలరేగిపోయింది తమన్నా. ఆ సినిమాలో ఆమె చేసింది చిన్న పాత్రే అయినా.. ఆ పాట, అందులో తమన్నా నాట్యాభినయం కొన్ని నెలలపాటు సోషల్ మీడియాను కుదిపేశాయనే చెప్పాలి. రీసెంట్‌గా 'స్త్రీ 2'లో కూడా ఓ చిన్న పాత్ర చేశారు తమన్నా. అందులో కూడా 'ఆజ్ కీ రాత్..' పాటలో సందడి చేశారు. ఆ సినిమా ఏకంగా 900కోట్ల క్లబ్‌లో చేరింది. దాంతో 'తమన్నా ఐటమ్ సాంగ్ చేస్తే సినిమా హిట్' అనే సెంటిమెంట్ మొదలైంది. మామూలుగానే సినిమావాళ్లకు సెంటిమెంట్లు ఎక్కువ. అందుకే.. దర్శక, నిర్మాతలంతా ఐటమ్ సాంగ్స్ చేయమంటూ తమన్నా ఇంటిముందు క్యూ కడుతున్నారట. దాంతో తమన్నా అసహనం వ్యక్తం చేశారు. రీసెంట్‌గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'నేను చేసిన పాటలు ఆ సినిమాల సక్సెస్‌లకు హెల్ప్ అవ్వడం ఆనందంగానే ఉంది. అందుకని, వరుసగా ఐటమ్ నంబర్లే చేయమంటే ఎలా? 'జైలర్' రజనీసార్ సినిమా అవ్వడంతో ఇష్టంతో చేశా. 'స్త్రీ2' డైరెక్టర్ అమర్ కౌశిక్ నాకు మంచి ఫ్రెండ్. తను అడగ్గానే కాదనలేక చేశా. అంతేతప్ప అదేపనిగా ఈ తరహా పాటలు చేయడానికి నేనేం ఐటమ్ గర్ల్‌ని కాదు..' అంటూ అసహనం వ్యక్తం చేసింది తమన్నా భాటియా.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written